## ఈ వారం శృంగారకథ

# కాడెదిరింది...

— నాచర్ల సూర్యనారాయణ

మేనకోడలి పెళ్లికి మూడు రోజులు ముందుగానే దిగపోయాడు రాజగోపాల్. భార్య పారిజాతాన్నీ, ఎనిమిదేళ్ల కూతురు జయశ్రీనీ, అయిదేళ్ల కొడుకు పాండూని వెంటబెట్టు కొచ్చేశాడు.

అప్పటికి ఒయిము ఉదయం పదవుతుంది.

అసలు, తనని వారం రోజులు ముందుగానే రమ్మని అక్కా, బావగారూ మరీ మరీ చెప్పారు. తనకీ రావాలని వున్నా పొలం పనులవల్ల తెమల్లేదు.

అందుకనే, పందిట్లో అతను రిక్షా దిగుతున్నప్పుడు బావగారు వెటకారమాడేడు— "అరే! అప్పుడే వచ్చాశాదేంటోయ్! పెళ్లియింకా మూడు రోజులుంది!" అని.

తను సమాధానం చెప్పలేదు. మాటలు రాక కాదు. ఆయనంటే చాలా గౌరవముంది తనకి. లోపలకి వెళ్లిన తరువాత అక్క కామాక్షి కూడా అదే మాట అంది. అది, ఆ ఇంట్లో జరుగుతున్న మొదటి శుభకార్యం గనుక, వాళ్లకి అదో ఆరాటం గానూ ఆదుర్దాగానూ వుంది. సహజమే కదా!

అప్పటికే ముఖ్యమయిన బంధువులు చాలా మంది వచ్చేశారు. యిల్లంతా కళకళ లాడిపోతోంది. ఏవైపున చూసిన పెళ్లి సందడి ముమ్మరంగా కనబడుతోంది. అటు వీధిలోనూ, యిటు పెరట్లోనూ చాలా పెద్ద పందిళ్లు వేశారు. వీధిలో పందిరికి చాందినీ సింగారింపు జరుగుతోంది....

పెళ్లి కుమార్తె తండ్రి ఓ తడవ పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు చేశాడు. అందుకని, ఆ హోదాకి తగిన హంగామా ఎటు చూసిన అగుపిస్తోంది.

క్రింద అన్ని గదులూ కలియ జూసి, తెలిసిన వాళ్లందరినీ పలకరించి, పెరట్లో కూడా అంతా పరికించి, మేడమీద కెళ్లాడు గోపాలం. అక్కడా గబగబా అన్ని ప్రక్కలా తిరగేసి — బరువుగా నిట్టూర్చాడు...

ఎక్కడా కాంచన జాడ కనుపించక పోవడమే తన నిరుత్సాహానికి కారణం!

ఆమె, తనలాగా పొరుగూరు నుంచి రావలసిన మనిషి కాదు. ఊళ్లో మనిషే! యిల్లు కూడా ఆ ప్రక్క వీధిలోనే!

కాంచన కనుపించక పోవడంతో, నాలుగు గంటలకి పైగా బస్సులో ప్రయాణం చేసొచ్చిన అలసట అర్జంటుగా తెలిసొచ్చిందతనికి సాలోచనగా బాత్‌రూం వైపు నడిచాడు.

పావుగంట తరువాత చక్కగా తయారై వీధిలోకి వచ్చాడు. ఆ ప్రాంతంలో తన బావగారు కనుపించక పోవడంతో, చాలా హుషారుగా కాంచన యింటి వైపు బయలు దేరాడు.

మేనకోడలి పెళ్లి మాటలు మొదలైనప్పట్నుంచీ మూడుసార్లు ఈ ఊరు రావలసివచ్చిందితను. ఏ ఒక్కసారీ కంచనని కలువడానికి కుదరలేదు... అది, తన ప్రయత్నలోపం వల్ల కూడా కాదు.

మొదటిసారి వచ్చినప్పుడు అడిగితే, ఆమె ఏదో పెళ్లికి అమలాపురం వెళ్లిందన్నారు. రెండు సారి వచ్చేటప్పటికి అన్నవరం కొండకి వెళ్లిందట. మూడోసారి— రామచంద్రపురంలో ఎవరో దగ్గర బంధువులు పోతే, పరామర్శకు వెళ్లిందని చెప్పారు. దానా దీనా, ఆమెని చూసి ఆరేడు నెలలైపోయింది.

ఈ ఊరొచ్చి కాంచనని చూడకుండా వెడితే, రెండు మూడు రోజులు మనసు మనసులో వుండదతనికి. ఎప్పుడైనా ఎందుకైనా ఆమె పుట్టింటికి వచ్చినప్పుడు తనకి కనిపించకుండా తిరిగి వెళ్లిపోయినా అలాగే వుంటుంది..

ఆ సంగతి ఆమెకీ తెలుసు!

అరుగు మెట్లెక్కి చావిట్లో అడుగు పెట్టేసరికి ఎదురుగా సాక్షాత్కరించింది కాంచన. "రా — రాత్రి కూడా అక్కడ నీ గురించి అనుకున్నాం — యింకా రాలేదేమిటని! ఎప్పుడు దిగబడ్డావ్?" సాదరంగా ఆహ్వానించి అభిమానంగా అడిగింది.

"ఓ అరగంటయింది....." అంటూ ఆమెని ఎగాదిగా చూశాడు తను.

కుంకుమ రంగు జరీ చీర కట్టింది. చీర రంగుతో కలిసిన చారల జాకెట్టు వేసింది. చీర కుచ్చెళ్లు కొంచెం పయికెగేసుకుని కట్టులోకి దోపుకుంది. లంగా కనబడుతోంది. తల బాగా రేగిపోయింది. గదిలో, పాలేరు కుర్రాడు స్టూలు మీద నిలబడి కాంక్రీటు అటక మీద ఏవో సామాన్లు సర్దుతుండడం కనిపించిందతనికి....

"రాబోయే చుట్టాల కోసం రెండు గదులు ఖాళీ చేసి యివ్వాళ మధ్యాహ్నానికి సిద్ధం చేయమని మా అక్క ఆర్డరేసింది. మా ఆయన పొలం వెళ్లి పంపించే వరకూ ఈ కుర్ర సచ్చినోడు రాలేదు... నువ్వెళ్లి ఆ గదిలో కూర్చో... రెండు నిముషాల్లో వచ్చేస్తాను" అంది కాంచన నవ్వుతూ.

అతనింకేమీ మాట్లాడకుండా కుడివైపు మొదటి గదిలోకి నడిచాడు. అది, కాంచన వాళ్ల పడకగది. కుర్చీలో కూర్చుని సిగరెట్టు వెలిగించాడు. ఆ గది చాలా నీటుగా అట్టిబెడుతుంది కాంచన...

ఆ వైపు రెండో గదిలో సామాన్లు కూడా ఎక్కడ ఎలా సర్దాలో పాలేరు కుర్రాడికి విడమరిచి చెప్పి, ఈ గదిలోకి వచ్చింది కాంచన... "మనం కలుసుకుని చాలా కాలమైనట్టుంది! బావున్నావా?" అతని కుర్చీ ప్రక్కగా వచ్చి నిలబడుతూ ఆప్యాయంగా అడిగింది.

"ఉహూ.... ఏమీ బాగాలేను" నీరసంగా చెప్పేడతను.

"ఏ పాపం? మీ బాబు యిచ్చిన యిరవై ఎకరాల మాగాణీ వుంది. నీ హయాం వచ్చాక నాలుగెకరాల మామిడితోట కొన్నావ్. మరో మూడెకరాలు కట్నం తెచ్చిన, ఉల్లి పెసరెట్‌లాంటి పెళ్లాముంది. రత్నాల్లాంటి యిద్దరు పిల్లలున్నారు — ఏంటమ్మా నీ కొచ్చి పడిపోయిన కష్టం?" కనుసొపర్ని అందంగా తిప్పుతూ వ్యంగ్యంగా నవ్వింది.

"నీకు తెలియదేంటి? నాకు కావలసిన ఉల్లి దోశ దొరకడం లేదు!" ఆమె వంక ఆశగా చూశాడు.

ఊ మొదలెట్టావా?" ఎగేసి పైకి దోపుకున్న కుచ్చెళ్లను క్రిందికి లాగి, ఆ చేత్తోనే ఓ మారు పయిట కూడా సర్దుకుని ముద్దుగా మందలించింది. "మనమేం చిన్న పిల్లల్లం కాదిప్పుడు... మన పిల్లలు కూడా పెద్దవాళ్లవుతున్నారు. యింకా ఏమిటి?"

"నా బాధ కూడా అదే! చూస్తుండగా మన పెళ్లిళ్లు జరిగి పదేళ్లు గడిచిపోయాయ్.

మన బంధువర్గంలో ఏ యింట్లోనైనా యిలా ఏదో శుభమో, అశుభమో జరిగినప్పుడు తప్ప మనం కలుసుకోవడం కూడా కుదరడం లేదు. యిక నేను భరించలేను. ఈసారి తాడో పేడో తేల్చేసుకోదలచుకున్నాను. ఈ మాట చెప్పాలనే పనిగట్టుకొచ్చాను" చాలా సీరియస్‌గా చెప్పాడు గోపాలం.

కిచకిచా నవ్వింది కాంచన "నేను కాదంటే రేప్ చేస్తావా?" మరింత దగ్గరకి వచ్చి నిలబడి మరీ అడిగింది..

"అలాంతకన్నా గత్యంతరం లేనప్పుడు తప్పదు మరి!"

"ఏడిశావ్ లే!"

"అంటే — నేనంతకి తెగించలేనని నీ ఉద్దేశ్యం?" కుర్చీలో నుంచి రివ్వున లేస్తూనే, ఎడమ చేతిని ఆమె నడుం చుట్టూ వేసి తనవైపు లాక్కున్నాడు..:

కంగారు పడలేదు కాంచన. ఆ కౌగిలి తనకి క్రొత్త కాదు... ఆ కౌగిలిలోనే తన జీవితాన్ని పండించుకోవాలని కలలు కనేది. అవి ఫలించే రోజు వచ్చేసరికి, ఎవరూ ఊహించని సమస్య ఎదురైంది. దాని ఫలితంగానే, తను కన్నబాబుని పెళ్లి చేసుకుని ఈ యింటికి రావల్సి వచ్చింది.

"చెప్పు... నేనంత చేతకాని, వాడినా?" కుడి చేతిని ఆమె పయిటలోకి పోనిస్తూ ఉక్రోషంగా అడిగాడు గోపాలం.

"నీకివ్వాళ ఏదో అయింది. అవతల పాలేరు కుర్రాడున్నాడు... వాడు చూశాడంటే నా పరువేంగానూ? కాస్త శాంతించు బావా?"

అతని బుగ్గ చిదిమి ముద్దుగా అడిగింది.

"మరయితే ఈసారి దగా చెయ్యనని మాటియ్"

"నిన్ను దగా చెయ్యాలన్న దురుద్దేశ్యం నా కెప్పుడూ లేదు బావా!"

"అయితే — ఎప్పుడూ?"

"చూద్దాం — పెళ్లియింకా మూడు రోజు లుంది. ఆ తరువాత కూడా నువ్విక్కడ రెండు మూడు రోజులుంటావ్... మరీ యింత యిదిగా నిలదీసి అడగడం కూడా భావ్యం కాదు... నన్ను కాస్త అవకాశం చూసుకోనీ?"

"నమ్మమంటావా?"

"నీ తోడూ..."

రెండు చేతులూ వెనక్కి తీసుకుని హుషారుగా గుమ్మం వైపు నడిచాడు గోపాలం. "ఆగు... కాఫీ తీసుకుని వెళ్లు" అంది కాంచన. అతనింక వెనక్కి తిరిగి చూడలేదు.

అతను వెళ్లిన వైపే చూస్తూ బరువుగా నిట్టూర్చింది కాంచన.

'ఎప్పటికైనా నువ్వే నా పెళ్లానివి' అని ధీమాగా చెబుతుండేవాడు గోపాలం.

మనసులో తనకీ అదే అభిప్రాయమున్నా, పైకి మాత్రం మహా బెట్టుగా "ఛీ! నేను నిన్ను పెళ్లి చేసుకోను" అంటుండేది తను. అతగాడు పౌరుష



పడేవాడు. తనని గట్టిగా ఆలింగనం చేసుకుని ముఖమంతా ముద్దులతో తడిపేస్తుండేవాడు. అప్పుడప్పుడే ఓ రూపుదిద్దుకొంటున్న తన వంపుల్ని సుతారంగా తడుముతూ గిలిగింతలు పుట్టించేవాడు ..

పయికి యిష్టం లేనట్టు నటిస్తూనే లోపల్లోపల ఆ స్పర్శానుభూతికి మహదానంద పడిపోతుండేది తను. కేవలం అందుకోసమే గోపాలం బావా వాళ్లింటికి వెళ్లిన సందర్భాలు కూడా లేకపోలేదు. ఎనిమిదో తరగతి చదువుతుండగా తను రజస్వల అయింది. దాంతో, తనని చదువుమానిపించేశారు పెద్దవాళ్లు. అయినా, బావా వాళ్ల యింటికి వెళ్లడానికి ఎవరూ అభ్యంతరం చెప్పేవాళ్లు కాదు.

గోపాలం కన్నా తను నాలుగేళ్లు చిన్న, అతను యింటర్మీడియేట్ చదివాడు. ముమ్మారు పరీక్షలు వ్రాశాడు గాని గట్టెక్కలేక పోయాడు. యిక చదువుకి దణ్ణం పెట్టి వ్యవసాయంలోకి దిగాడు. చామన ఛాయ అయినా సన్నగా పొడవుగా బావుండేవాడు. వయసుతోపాటు, అతని పట్ల యిష్టత కూడా పెరుగుతూ వచ్చింది తన మనసులో.

పెద్ద వాళ్లకి కూడా, తమ యిద్దరికీ పెళ్లి చేయాలన్న ఆలోచన వుండేది. అందుకే అతనితో అంత చనువుగా వుండగలిగేదేమో! ఎప్పుడు ఏమాత్రం అవకాశం దొరికినా, తనని కౌగిలిలో బంధించేస్తుండేవాడు గోపాలం. అయితే, ఏనాడూ అతనని శృతి మించనివ్వకుండా ఆపుకుంటూ వచ్చింది. అతను కూడా ఎక్కడ ఆగమంటే అక్కడ ఆగిపోయేవాడు. 'మన మొదటి రాత్రి అనుభూతుల్ని ముందుగానే చవి చూడాలన్న దురాశ నాకు కూడా లేదు లేవోయ్!' అంటుండేవాడు.

తమ వివాహానికి సంబంధించిన మాటలు ప్రారంభమయ్యాయ్. యిక సుముహూర్తం నిర్ణయం జరుగబోయే సమయంలో తన నాన్నమ్మ, ఎవరూ ఊహించని విధంగా ఓ అడ్డుపుల్ల పడేసింది!

తమ రెండు కుటుంబాల మధ్యా వున్న బంధుత్వాన్ని యింకో తరం ముందుకు తీసుకెళ్ళి — ఎప్పుడో గతించి పోయిన వాళ్ల పేర్లూ, వాళ్ల చుట్టరికాలూ ఏకరువు పెట్టి, వాటిని బట్టి ఏవో క్రొత్త వరసలు వల్లించుకొచ్చి "ఆ ఇద్దరూ తండ్రీ కూతుళ్ల వరస వాళ్లు! యిప్పుడు ఏదో క్రొత్త వరుస కలుపుకుని బావా మరదలుగా చెలామణీ అయిపోతున్నారుగానీ — మనం మన పెద్దోళ్ల సంగతి కూడా చూసుకోవాలి గదా? ఈ పెళ్లికి నేను చస్తే వప్పుకోను. అంతకీ కావాలంటే నేను చచ్చిపోయాక చేసుకోండి ఈ పెళ్లి. యిటువంటి తప్పుడు వరసల పెళ్లిళ్లు చేస్తే మన రెండు కుటుంబాలకీ అరిష్టమే!" అని ఓ బాంబు పేల్చిందావిడ.

## 'డేడీ' నాయిక

ప్రముఖ దర్శకుడు మహేష్‌భట్ కుమార్తె పూజాభట్ తన తండ్రి దర్శకత్వం వహించిన 'డాడీ'లో కథానాయికగా వేసింది. అందులో ఆమె నటనకు విశేష ప్రశంసలు రావడంతో వెంటనే అమీర్‌ఖాన్ సరసన 'దిల్ హైకి మాన్‌తానహీ' చిత్రంలో నటించేందుకు అంగీకరించింది.



ఆ మాటతో యిరు పక్షాల పెద్దలూ సందేహంలో పడిపోయారు. తన తండ్రికి ఆ ముసిలావిడ మాటను ధిక్కరించడానికి ధైర్యం చాల్లేదు.

అంతే

ఆ రోజు నుంచీ తనకి పయిసంబంధాలు చూసే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయ్. అప్పట్లో తను ఎంత ఏడ్చేదో ఆ భగవంతుడికే తెలుసు. గోపాలం ఆ ముసలమ్మ మీద కారాలూ మిరియాలూ నూరేవాడు. 'ఆ ముసిల్దాని బుర్ర బద్దలు గొట్టి కాంచన మెళ్లో తాళికట్టేస్తాను' అంటుండేవాడు.

ఒకరోజు తనని చాటుగా పిల్చి 'నాతో వచ్చేస్తావా? ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయి అన్నవరం కొండ మీద పెళ్లి చేసుకుందాం' అన్నాడు. అతనిని శాంత పరిచి, సముదాయించి పంపించేసరికి తల ప్రాణం తోక కొచ్చింది తనకి. అతనిని ఊరడించి పంపించాలన్న ఆదుర్దాలో "నా మనసులో నీ కెప్పుడూ స్థానముంటుంది. పెద్దల మాటను ధిక్కరించే ధైర్యం లేనంత మాత్రాన, నాకు నీ మీద యిష్టం లేదని మాత్రం అనుకోకు, నాగుండెలో నువ్వెప్పుడూ పదిలంగానే వుంటావ్" అనడం తప్పొచ్చింది.

యిన్నేళ్ళు గడిచిపోయినా, అతనా మాట మరచిపోలేదు. తన మీద యిప్పటికీ అదే మోజుతో వున్నాడు. ఎప్పుడు ఎక్కడ ఏ సందర్భంలో కలిసినా, తన మోజు తీర్చమని ఒకటే సతాయింపు. కాస్తంత ఏకాంతం దొరికిందంటే చాలు — తన మీద కలబడిపోవాలని ఆశ పడిపోతుంటాడు. ఎప్పటికప్పుడే ఏదోకసాగు చెప్పి నేర్పుగా తప్పించుకొస్తోంది తను.

గోపాలం, తనూ అప్పట్లో అభిమానంగా వుండడం, తమ పెళ్లి వ్యవహారం ముహూర్తం పెట్టుకునే పాయింటు వరకూ వచ్చి ఆగిపోవడం, ఆ తరువాత కూడా తామిద్దరి మధ్యా అదే చనువు కొనసాగుతుండడం — చాలా మందిలో చాలా అనుమానాలు కలిగించాయ్.

గోపాలం భార్య పారిజాతానికీ, ఆమె యింట్లో వాళ్లకీ తనకి గోపాలంతో అక్రమసంబంధం వుందనే నమ్మకం బాగా వుంది. అయితే, పారిజాతం నిండుకుండ. ఆ విషయాన్ని గురించి తన దగ్గర ప్రస్తావించడంగానీ, సూటిపోటి మాటలతో పరోక్షంగా దెప్పిపొడవడంగానీ ఎప్పుడూ చెయ్యలేదు. కాగా, తనతో ఎంతో అభిమానంగా మాట్లాడుతుంది. నోరారా 'అక్కా' అని పిలుస్తుంది. అందుకే, తనకి పారిజాతమంటే చాలా యిష్టం.

తన ఊళ్లో తన తోటి స్నేహితురాళ్లకీ, బంధువర్గంలోని చాలా మంది ఆడాళ్లకీ కూడా అదే అనుమానముంది. 'ఊళ్లోకి వచ్చాక మీ గోపాలం బావని కలిశావా?' అని అడుగుతుంటారు. అందులో కొందరు కాస్తంత మోటుగా వెటకారాలాడ్డం కూడా జరుగుతుంటుంది. తను నవ్వేసి వూరుకోవడమో, అవతలి మనిషిని బట్టి తగిన సమాధానం చెప్పి నవ్వులాట పట్టించడమో చేస్తుంటుంది.

ఎవరేమనుకున్నా తనకీ, అతనికీ వుండకూడని సంబంధమేదీ లేదు. ఎప్పుడైనా ఒంటరిగా తారస పడినప్పుడు మాత్రం చనువుగా చేయిపట్టుకోవడం, భుజం మీద చెయ్యివేయడం చేస్తుంటాడతను. అది కూడా తప్పని చెప్పలేక పోవడం తన బలహీనత కావచ్చేమో!

గుండెల మీద చెయ్యి వేసుకుని వాస్తవం చెప్పాల్సి వస్తే — గోపాలం బావ మీద యిప్పటికీ తనకామోజుంది.

ఒక్క క్షణం వదిలి పెట్టడం లేదు గోపాలం. కాంచన ఏ ప్రక్కనుంటే ఆ ప్రక్కనే ఏదోక పని కల్పించుకుని తిరుగుతున్నాడు. "నామాటేం చేశావ్?" అన్నట్టు చూపులతోనే నిలదీస్తున్నాడామెని.

బంధువులందరూ వచ్చేశారు. యిల్లంతా చాలా సందడిగా వుంది. యిక ఆ మరుసటి రోజునే పెళ్లి. ఆ సాయంత్రం, ఏదో పని మీద మేడ మీదకి వెళ్లి వస్తున్న కాంచన చేయిపట్టుకుని ఆపి "ఓసారిలారా" అని పిలుచుకుని, మళ్లీ వెనక్కి తీసుకెళ్లాడు గోపాలం.

## ఇదో పద్ధతి!



ఎక్కువ సినిమాలు లేక, ఎదుగూ బొదుగూ లేని హీరో చంకీ పాండే తన ఇమేజ్‌ని పెంచుకోవడానికి ఓ కొత్త పద్ధతి' కనిపెట్టాడు. అర్జంటుగా మార్కెట్లో ఉన్న సినిమా పత్రిక లన్నింట్లో పెద్ద పెద్ద ఫోటోలు, ఇంటర్వ్యూలు వరుసగా వచ్చేట్లు చేసి 'ఇతడూ ఓ సూపర్ స్టారే!' అన్న ఇమేజ్‌ని జనాల్లో కలిగించాలని తాపత్రయ పడుతున్నాడు.

అతని ఉద్దేశ్యం అర్థమైపోయింది కాంచనకి. మాట్లాడకుండా అతని వెంట వెళ్లింది. తిన్నగా మూల గదిలోకి తీసుకువెళ్లి "నీ ఉద్దేశ్యం ఏమిటి?" సూటిగా అడిగాడు.

వాదన పెట్టుకోడానికీ, మాటలు పెంచుకోడానికీ వీలుకాని ప్రదేశం అది. ఎవరో ఒకరు ఏదోక పని మీద అక్కడ తచ్చాడుతూనే వున్నారు. అందుకని, మరింకేం సంకోచించకుండా చెప్పేసింది కాంచన—

"రాత్రి భోజనాలయ్యాక, తొమ్మిది గంటలప్పుడు నువ్వు మా యింటికి వెళ్లు. తిన్నగా మెట్లు ఎక్కి మేడ మీద గదిలో విశ్రాంతి తీసుకో. నేను ఏదో ఒక టైంలో వీలు చూసుకుని వస్తాను. నేను రావడం ఆలస్యమయినా, నువ్వు బయటకి రావద్దు. ఎవరైనా చూశారంటే బావుండదు. మేడ మెట్లు ఎక్కేటప్పుడు కూడా, క్రింది గదుల్లో వుండే మన బంధువులెవరూ నిన్ను చూడకుండా జాగ్రత్త పడితే బావుంటుంది..." అని.

నమ్మకం కలగలేదు గోపాలానికి. "ఒట్టు వెయ్" అని కుడిచెయ్యి చాపేడు. "ఒట్టు — నీ తోడు" అని ఆ చేతిలో తన చెయ్యివేసి నవ్వుతూ వెళ్లిపోయింది కాంచన....

బ్రహ్మానందం పడిపోతూ, ఆ నడకకి తాళం వేస్తున్నట్టు లయబద్ధంగా కదుల్తున్న ఆమె పిరుదుల వంక మోజుగా చూస్తూ నిలబడిపోయాడు గోపాలం.

ఆమెకిద్దరు సంతానం. యిద్దరూ మగపిల్లలే. ఆపరేషను కూడా చేయించేసుకొంది.

అప్పటికన్నా కాస్తంత వళ్లు చేసింది. మనిషి కొంచెం పొట్టి కావడం వల్ల చిక్కటి వంపులతో పిటపిటలాడుతుంటుంది... ఆడతనం మూర్తీభవించే ఆమె అందాన్ని ఆ రాత్రి తను పొందబోతున్న ఆనందంలో, క్షణమొక యుగంలా గడపసాగేడు గోపాలం.

ఎనిమిది గంటలకల్లా భోజనం చేసేశాడు. రేపటి ఊరు పంక్తికి పెద్ద ఎత్తున సాగుతున్న ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ ఓ గంట కాలక్షేపం చేశాడు. పల్లెటూళ్లలో యిప్పటికీ, ఉదయం తొమ్మిదియ్యేసరికి వడ్డనలు ప్రారంభమై పోతాయ్! అందుకే ఆ హడావిడి.

ట్రాక్టరు ట్రాలీ మీద వచ్చిన కుర్చీలను దింపించడంలో ముఖ్యపాత్ర వహిస్తున్న కాంచన మొగుడు, పందిరికి అవతలిగా కనుపించాడు. అతని వాలం చూస్తుంటే — ఆ రాత్రంతా యిక్కడే పనుల పురమాయింపులోనే వుండి పోతాడుగామోనని పించింది తనకి. యిది దృష్టిలో పెట్టుకునే కాంచన అలా చెప్పి వుంటుందని నిర్ధారించుకున్నాడు...

ఎవరి కంట పడకుండా మెల్లగా పందిట్లో నుంచి మాయమైపోయాడు గోపాలం. కాంచన సూచన ప్రకారం తనని ఎవరూ గమనించకుండా జాగ్రత్త పడి మేడ మీదకి వెళ్లిపోయాడు.

అక్కడున్నది ఒక్కటే గది. బయటి వైపున గెడిపెట్టి వుంది. తలుపు తెరచుకుని లోపలకి వెళ్లి, మళ్లీ జాగ్రత్తగా తలుపు జారేశాడు. అప్పుడప్పుడు ఆ యింటికి రావడం పోవడం జరుగుతుంటుంది గనుక, ఆ ఇంట్లో ఎక్కడేమున్నదీ తనకి గుర్తే! లయిటు వేయడం శ్రేయస్కరం కాదనుకుని తడుముకొంటూ మంచం దగ్గరకి వెళ్లాడు...

క్షణాలూ, నిముషాలూ భారంగా గడుస్తున్నాయ్...

సుమారు ఓ ముప్పావుగంట గడిచింది.

యిక, తను సహనాన్ని కోల్పోతున్న టయిములో తలుపు తెరుచుకున్న చప్పుడు సన్నగా వినిపించింది.

వెల్లకిలా పడుకుని ఆలోచిస్తున్న వాడల్లా, ఒక్క ఉదుటున ఉల్లాసంగా లేచికూర్చుని "అబ్బ! వచ్చావా?" అన్నాడు. దానికి సమాధానంగా తలుపు గెడపెట్టిన చప్పుడు వినిపించింది. ఆ మరు నిమిషంలో ఆమె మంచం మీదకి చేరింది... ఆ తక్షణం అతని రెండు చేతులూ ఆమెను బలంగా చుట్టేశాయ్...

"ఛీ! ఏమిటీ ఆత్రం?" ముద్దుగా గొణిగింది కాంచన.

అతనింకేం వినిపించుకోలేదు. ఓ ప్రక్క ఆమెను ముద్దులతో ఉక్కిరి బిక్కిరి చేస్తూనే యింకో ప్రక్క రెండు చేతులతోనూ ఆమె వంపుల మీద దాడి ప్రారంభించాడు....

పారవశ్యంతో మైమరచిపోతూ తలగడ మీదకి వాలిపోయింది కాంచన. అతనూ ఆ పట్టునే ఆమె మీదకి ఎగ్రబాకి పోయాడు....

ఓ గంట గడిచింది....

"యిక చాలు... నువ్వు మెల్లగా దిగి అక్కడి నెళ్లిపో... నేను తరువాత నెమ్మదిగా వస్తాను" అందామె..

మరింక కొసరు బేరం పెట్టలేదతను.

చిరకాల వాంఛితం నెరవేరిందన్న సంబరంతో తిరిగి పెళ్లి వారింటికొచ్చాడు గోపాలం. పనులు చేసేవాళ్లకి అక్కడేం కొదువ లేదు గనుక, తను ఏదోక మూల నడుం వాల్చేయడం మంచిదనుకుని పెరటిలోకి నడిచాడు...

కొంచెం వళ్లున్న ఓ శాల్తీకి ప్రక్కనే కూర్చుని, తనని చూసి ముఖం దాచుకోడానికి ప్రయత్నిస్తున్న కాంచన, ఆయాచితంగా అతని దృష్టిలో పడింది! కొయ్యబారి పోయాడు గోపాలం!

ఆ మేడ మీద గదిలో నుంచి తను బయటికి వచ్చేసరికామె వంటి మీద మాలుపోగు కూడా లేదు. తానిలా రావడంతోనే ఆ బట్టలన్నీ కట్టుకుని, తనకన్నా ముందు యిక్కడికి చేరుకుని, ఈ గుంపులో కలిసిపోవడం సాధ్యమా?! బుర్ర తిరిగిపోయిందతనికి...

అదేటయిముకి ఆ ప్రక్కగా ఓ పాలేరు వచ్చాడు. వాడిని దగ్గరకి పిలిచి "అర్జంటుగా ఓ మడత మంచం, తలగడా తీసుకురా" అని ఆదేశించాడు. అతను ఆ యింటి యజమానురాలి తమ్ముడని వాడికి తెలుసు. అందుకే, అతను చెప్పిన రెండింటితోపాటు ఓ మంచి దుప్పటి కూడా తీసుకొచ్చాడు.

ఆ పెరటి చివరలో, వెలుతురు తక్కువగా వున్న మూలన పక్క వేయించుకుని నడుం వాల్చేడు గోపాలం. ఎంతగా గింజుకున్న కాంచన స్థానంలో వచ్చిన ఆ ఆగంతకురాలెవరన్నది అతనికి అంతుపట్టలేదు.

కాకపోతే— ఆమె, తనకి బాగా కావలసిన బంధువర్గంలో మనిషే అయ్యుండాలన్న నిర్ణయాని కొచ్చాడు.

చిన్నప్పటి నుంచీ పెంచుకున్న ఆశల వల్ల తనకి కాంచన పట్ల ఆమోజుండి పోయిందే తప్ప, తను వేరే తిరుగుళ్లకి అలవాటు పడినవాడు కాదు.

లయిటు వేయక పోవడం వల్ల అది తను కోరుకొంటున్న ఉల్లిదోశగా భ్రమించి రెచ్చిపోయాడు తను. కాని "నా మీద కోపం వచ్చిందాబావా?" మెల్లగా మంచం ప్రక్కకి వచ్చి చిన్నగా అడిగింది కాంచన. ముఖం మీద మోచేయి కప్పుకుని ఆలోచనలతో బుర్రబద్దలు గొట్టుకుంటున్న గోపాలం, నెమ్మదిగా లేచి

# యాడ్స్ ఎరౌండ్ ది వరల్డ్

## నిర్వహణ: మానేపల్లి కళ్యాణీసంపత్




### భయం లేకుండా ఎక్కువే తిని, స్లిమ్‌గా కన్పించండి!

పద్నాలుగేళ్ళ అమ్మాయిలు స్వీట్స్, చాక్‌లెట్స్, ఐస్‌క్రీమ్స్ తింటూ సరదగా ఉంటారు. ఆహార భోజన విషయాల్లో కూడా ఎలాంటి సంకోచం లేకుండా సంతృప్తిగా విందారగిస్తారు. అంతకు మునుపు ఇష్టమైనట్లుగా తినడం ఆపివేస్తారు. అబ్బాయిల్ని తమవైపు ఆకర్షించే ప్రయత్నాల్లో వేటు సాగిస్తారు. మరింత అందంగా స్లిమ్‌గా కన్పించాలని తాపత్రయం పడతారు.

ఇకనుండి అలాంటి భయం లేకుండా — శరీరాకృతిలో విపరీతమైన మార్పులు రాకుండా, స్లిమ్‌గా కన్పించేందుకు గాను 'కాలోరీ ఎలిమినేటర్' వచ్చేసింది.

ఐదు రోజులు వరుస క్రమంగా కాలోరీ ఎలిమినేటర్ గుళికలు సేవిస్తే— మీరే ఆశ్చర్యపోయేలా నిటారుగా ఓ య్యారాల్ని ఒలక బోయే వచ్చు!

మీ ఇష్టం వచ్చినట్లు ఎలాంటి రకమైన ఆహార పదార్థాల్ని కూడా తీసుకోవచ్చు. క్రొవ్వు పదార్థాలు తీసుకున్న ఈ గుళికలు ఎంతో సులువుగా జీర్ణమైపోయి— బరువుని తగ్గిస్తూ, శరీరాన్ని స్వాధీనంలో ఉంచుతుందని కాలోరీ ఎలిమినేటర్ చెబుతోంది!




కూర్చున్నాడు...

"నేను రావాలని బయలు దేరబోతున్న సమయంలో మీ అక్క నాకీ పని పురమాయించి యిక్కడ కూర్చోబెట్టేసింది" బాధగా చెప్పింది.

వికారంగా నవ్వేడతను. "మనసంటూ ఒకటి ఏడిస్తే సవాలక్ష మార్గాలుంటాయ్! సరే — యిక ఆ సంగతి వదిలెయ్. నువ్వెవరినైనా ఆ గదిలోకి వెళ్లమని పంపించావా?" తాపీగా అడిగాడు.

"నేనెవరిని పంపించేనూ?!" అని తెల్లబోయిందామె...

జరిగిన విషయమంతా చెప్పేడతను. ఆమె నమ్మలేకపోయింది.

"నువ్వు దగా చేసినందుకు నేను బాధపడ్డం లేదు. నా బలహీనతని కనిపెట్టి ఒక ఆడది మహా సులువుగా నన్ను వెర్రి వెధవని చేసినందుకు' సిగ్గు పడుతున్నాను...."

"నిన్ను దగా చేద్దామని నా ఉద్దేశ్యం కాదు బావా... నీతో తప్పు చేయాలని నాకూ వుంది. కానీ ఏమిటో? ఆ ఆలోచనతో అడుగు ముందుకి వేయబోతున్నప్పుడల్లా మనసు వెనక్కి లాగుతోంది. .. అప్పట్లో మా నాన్నమ్మ చెప్పిన మాటలు గుర్తొస్తుంటాయ్. అందుకే — ధైర్యం చేయలేక పోతున్నాను...."

మాట పెగల్లేదు గోపాలానికి, చెప్పకూడనిదంతా చెప్పేసి, చేయకూడనిదంతా చేయించేసి, రాయకూడనిదంతా రాసేసి— చివరికి ఓ నీతి వ్యాకం ప్రబోధించడంతో ముక్తాయింపు యిచ్చేస్తున్న కథలు యిటీవల కాలంలో చాలా చదువుతున్నాడుతను. కాంచన కూడా అదే రూట్‌లో వచ్చినందుకు నవ్వొచ్చిందతనికి.

"నిజంబావా... నా మాటనమ్ము..." దీనంగా చూసిందామె.

"యిప్పటి దాకా అన్నీ నమ్మేను. యిప్పుడిక నమ్మక చేయ గలిగిందేమీలేదు! పదేళ్ల క్రిందట — 'నువ్వు నాతో లేచివచ్చేయ్' అనడిగినప్పుడే నువ్వే మాట చెప్పివుండాల్సింది కాని — ఆ రోజున నువ్వు కూసిన కూత వేరు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకూ అవకాశం దొరికినప్పుడల్లా నన్ను వెర్రి వెంగళప్పను చేస్తూనే వచ్చావ్! యిక ఈ డ్రామా యింతటితో ఆపేద్దాం..." అని మంచం దిగాడతను...

"ఒక మాట మాత్రం గుర్తుంచుకో... యిక ముందెప్పుడైనా, ఎక్కడైనా మనం పొరపాటున ఒకరి కొకరం తారసపడ్డం జరిగితే— నువ్వు నీ నీతికే నిలబడి, నన్ను 'నాన్న' అనో 'చిన్నాన్న' అనో పిలిస్తే చాలా బావుంటుంది. ఆ పైలోకంలో వున్న మా నాన్నమ్మ ఆత్మకి బోలెడంత శాంతిని చేకూర్చిన దానివవుతావ్!" అనేసి విసురుగా అక్కడి నుంచి వెళ్లిపోయాడు గోపాలం. ●